---

పల్లవి: గొబ్బియ్యల్లో గొబ్బియ్యల్లో కొండానయ్యకు గొబ్బియ్యల్లు

ఆదీలక్ష్మి అలవేలమ్మకు అందమైన గొబ్బిళ్ళు

కన్నె పిల్లల కోర్కెలు తీర్చే వెన్నాలయ్యకు గొబ్బిళ్ళు ఆ....వెన్నాలయ్యకు గొబ్బిల్లో

ముద్దులగుమ్మ బంగరుబొమ్మ రుక్మినమ్మకు గొబ్బిల్లో ఆ........రుక్మినమ్మకు గొబ్బిళ్ళు ||పల్లవి||

హైలో హైలేస్సారే హరిదాసులు వచ్చారే దోసుల రాసులు తేరే గప్పున నింపేయరే

డూ డూ బసవన్న చూడే వాకిట నిలుచున్నాడే అల్లరి చేస్తున్నాడే సందడి మొనగాడే

కొత్తల్లుల్ల అజమాయిషీలే బావామరదళ్ళ చిలిపి వేషాలే కోడి పందాల పరవల్లే తోడు పేకాట రాయల్లే

వాడ వాడంతా సరదాల చిందులేసేలా

అను పల్లవి: భగ భగ భగ భగ భోగి మంటలే ఘన ఘన ఘన ఘన గంగిరెద్దులే

కణ కణ కణ కణ కిరణ కాంతులే ధగ ధగ ధగ ధగ ధను సూర్యుడే

చక చక చక చక మకర్రాశిలో మెరసె మురిసే సంక్రాంతి ||2||

మూన్నాళ్ళ సంబరమే ఉత్సవమే ఏడాది పాటంత జ్ఞాపకమే

క్షణం తీరిక క్షణం అలసట వశం కాని ఉత్సాహమే

రైతే రారాజుగా రాతలే మారగా పెట్టు పోతలతో అందరికి చేయూతగా

మంచి తరునాల్లకే పంచపరమాన్నమే పంచిపెట్టేలా మనలోని మంచితనమే ||అను పల్లవి||

ఏ భగ భగ ఘన ఘన కన కన ఏ భగ భగ ఘన ఘన ధగ ధగ ధను సూర్యుడే

రోకళ్ళు దంచేటి దాన్యాలే మనసుల్ని నిమ్పేటి మాన్యాలే

స్వరం నిండుగా సంగీతాలుగా సంతోషాలు మన సొంతమే

మట్టిలో పుట్టిన పెట్టు బంగారమే పెట్టి చేసారు మన హృదయాలనే

సాన పెట్టేయి ఇలా కోరుకుంటే అలా నింగి తారల్ని ఈ నేలలో దండించేలా ||అను పల్లవి||

www.telugulyrics.org